పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు..

పరిగి, జూలై 14: పరిగి మండలం పెద్ద మాదారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పట్లో తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను వారు ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారి చిన్ననాటి గుర్తులను ఒకరికొకరు పంచుకున్నారు.

ధారూరు, జూలై 14: మండల పరిధిలోని కుక్కింద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-2004 బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఆనాటి గురువులను ఘనంగా సన్మానించి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ ఇరవై సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదయ్య, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చంద్రశేఖర్, సోమశేఖర్ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికుల నిరసన

- ఒకేపూట ఎనిమిదిగంటల పని విధానం కొనసాగించాలి
- పెండింగ్ వేతనాలు చెల్లించాలి

వికారాబాద్, జూలై 14 : మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహి పాల్ డిమాండ్ చేశారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలో పని చేసే చోట 2వ రోజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు చెల్లించాలని, తదితర కార్మికుల డిమాం డ్లకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. కార్మికులకు కనీస వేతనా లు అమలు చేసి, ఒక్కపూట పని విధానం కొనసాగించాలని తెలిపారు. రెండు పూటలు పనికి పోయి రావడం వల్ల చాలా ఇబ్బందులు ఎదు రవుతున్నాయన్నారు. ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 12 వరకు డ్యూటీ పెట్టాలని మున్సిపల్ సీఐటీయూ యూనియన్ డిమాండ్ చేస్తున్నదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమాద బీమా రూ.20లక్షలు ఇవ్వాలని, పనిలో నుంది తొలగించిన కార్మికులను తిరిగి డ్యూటీ లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులు ఆపాలని, లేనిచో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు లక్ష్మమ్మ , శాంతిబాయి, అనంతమ్మ, స్వప్న, మంగ్లినాయి, అలవేలు, పెంటయ్య, అనంతయ్య, కుమార్, అంజయ్య, ఇర్యానైక్, రమేశ్, నర్సింహులు, యాదగిరి, యాదయ్య, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

కిరాణా దుకాణంలో చోరీ

పెద్దేముల్, జూలై 14 : మండల పరిధిలోని జనగాం గ్రామ ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర కిరాణా జనరల్ స్టోర్ దుకాణంలోకి శనివారం అర్ధరాత్రి దుండగులు చొరబడి రూ.2,500, రూ.1200 వందల కాయిన్‌ల నగదుతోపాటు, రూ.4 వేల విలువ గల సామన్లు, పది లీటర్ల పెట్రోల్‌ను దొంగలించారు. బాధితుడు బాల్‌రాజ్ కథనం ప్రకారం... రోజు మాదిరి శనివా రం రాత్రి 9 గంటలకు దుకా ణాన్ని మూసి తిరిగి ఆదివారం ఉదయం 6 గంటలకు తెరిచాడు. అప్పటికే దుకాణం వెనుకభాగంలో డబ్బాకు కన్నెం వేసి చోరీకి పాల్పడ్డా రు. ఘటనపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.గిరి తెలిపారు.

ధారూరు, జూలై 14: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకోని మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో ఆదివారం గ్రామదేవత మైసమ్మ తల్లికి ఘనంగా భోనాలు తీశారు. మైసమ్మతల్లి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యాలను సమర్పించి ప్రతి ఏటా కంటే ఈసారి పంటలు బాగా పండి అధిక దిగుబడులు రావాలని, కుటుంబ సమేతంగా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.

ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

తాండూరు రూరల్, జూలై 14: తాండూరు మండలం, గుంతబాసుపల్లి గ్రామంలో 9 ఏండ్లుగా ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన అనిల్‌కుమార్, బాలకృష్ణలు బదిలీపై వెళ్లారు. ఆదివారం గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జగదీష్ మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థి, విద్యార్థులతోపాటు గ్రామస్తుల హృదయాల్లో ఉపాధ్యాయులు చిరస్థాయిగా నిలిచిపోయేలా సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అజ్గర్‌పటేల్, దస్తయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఖైరత్‌అలీ, గౌస్‌పటేల్, తుల్జారామ్, మహబూబ్‌అలీ, యాదప్ప, తుల్జప్ప, తదితరులు ఉన్నారు.

రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన

దోమ, జూలై 14: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయ కూడలిలో వాహనదారులకు, ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై ఏఎస్సై సూర్యనారాయణ పోలీసు సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టూ వీలర్‌పై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణం చేసేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. అపరిచితులు గ్రామాల్లో సంచరిస్తున్నట్లు అనుమానం వస్తే వెంటనే 100కు డయల్ చేసి సమాచారం అందించాలన్నారు. సైబర్ నేరగాలు సోషల్ మీడియా వేదికగా బ్లూ లింక్‌లను పంపించి మోసాలకు పాల్పడుతున్నారని ఎట్టి పరిస్థితులలో బ్లూ లింక్‌లను టచ్ చేయకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.

కూల్ డ్రింక్‌లో మత్తు మందు ఇచ్చి..

కాచిగూడ, జూలై 14: మైసూర్ రైల్లో ప్రయాణిస్తున్న దంపతులకు కూల్ డ్రింక్‌లో మత్తు మందు ఇచ్చిన దుండగులు బంగారు నగలు, నగదు, సెల్‌ఫోన్ దోచుకుపోయారు. ప్రస్తుతం ఆ దంపతులు నగరంలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన హిందూపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో జరిగింది. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కథనం ప్రకారం.. కడప జిల్లా వెంపల్లి ప్రాంతానికి చెందిన వెంకటరాంరెడ్డి విశ్రాంత లెక్చరర్. కొడుకు బెంగళూర్‌లో ఉంటాడు. కూతురు హైదరాబాద్‌లో ఉంటుంది. కొడుకును చూడడానికి బెంగళూర్‌కు వెళ్లి.. కూతురును చూడడానికి మైసూర్ రైల్లో బి-1 కోచ్‌లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్యం హిందూపూర్ రైల్వేస్టేషన్ సమీపంలో కింది బర్త్‌లో ఉన్న ఇద్దరు దుండగులు దంపతులతో మాటామాట కలుపుతూ.. వారికి కూల్‌డ్రింక్‌లో మత్తు మందు ఇచ్చారు. దీంతో ఆ దంపతులు స్పృహ కోల్పోయి, మత్తులోకి వెళ్లిపోయారు. ఇదే అదునుగా భావించిన దుండగులు వెంకటరాంరెడ్డి బ్యాగులోంచి 8 గ్రాముల బంగారు నగలు, రూ.2000 నగదు, ఖరీదైన సెల్‌ఫోన్‌ను దొంగిలించి పారిపోయారు. ఆదివారం రైలు కాచిగూడ రైల్వేస్టేషన్‌కు వచ్చింది. వారు దిగకపోవడంతోఅనుమానం వచ్చి.. ఆ బోగిలోని ప్రయాణికులు కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైద్య పరీక్షల కోసం కూతురు ఉండే కొంపల్లిలోని ప్రైవేటు దవాఖానకు తరలించారు. వెంకటరాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం హిందూపూర్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు కేసు బదిలీ చేసినట్లు కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

నకిలీ పత్రాలతో స్థలాన్ని విక్రయించిన ముగ్గురి అరెస్టు

పీర్జాదిగూడ, జూలై 14: నకిలీ పత్రాలు సృష్టించి ఇతరుల స్థలాన్ని విక్రయించిన ముగ్గురిని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని ఓల్డ్ బోయినపల్లికి చెందిన కటిక మాల, ఘాస్‌మండికి చెందిన సంగం జోత్స్న, తుపాకి రాజు కలిసి చెంగిచర్లలోని రామకృష్ణ లే అవుట్‌లో ఉన్న ఓ వ్యక్తికి చెందిన 1000 గజాల స్థలాన్ని కాజేందుకు పథకం వేశారు. ఆ స్థలం యజమాని పేరుతో నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి.. కొందరి పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. ఆ తర్వాత అదే స్థలాన్ని కొద్ది రోజుల తర్వాత నిందితుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకుని స్థలాన్ని అమ్ముకున్నారు.
ఈ విషయం తెలుసుకున్న సదరు స్థలం జీపీఏ హక్కుదారు ముల్లపూడి వెంకటసుబ్బారావు మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తులో భాగంగా నిందితులైన మాల, జోత్స్న, రాజును అరెస్టుచేసి, ఆదివారం రిమాండ్‌కు తరలించారు.

గంజాయి స్వాధీనం: ఇరువురి అరెస్ట్

వికారాబాద్, జూలై 14 : గంజాయి నిల్వ చేసిన వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం.. జిల్లా మద్య నిషేధ, ఆబ్కారీ అధికారి విజయభాస్కర్ ఆదేశాల మేరకు శనివారం మధ్యాహ్నం పూడూరు మం డలం మిర్జాపూర్ గ్రామంలో గంజాయి నిల్వలు ఉన్నాయన్న విశ్వసనీయమైన సమాచారం మేరకు వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో మహమ్మద్ ఆసిఫ్ ఇంట్లో 300 గ్రాముల ఎండు గంజాయి లభించిందన్నారు. అతను ఇచ్చిన సమాచారం మేరకు చేవెళ్ల మండలం అంతారం గ్రామానికి చెందిన మొల్ల షెర్ఖాన్ ఇంట్లో సోదాలు చేయగా అతని వద్ద 300 గ్రాముల ఎండు గంజాయి , 150 గ్రాము ల గంజాయి విత్తనాలు లభించినట్లు తెలిపారు. ఇద్దరి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి నట్లు డిస్టిక్ టాస్క్ ఫోర్స్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి దాడులలో ఎస్సై ప్రేమ్ కుమార్ రెడ్డి, సిబ్బంది విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంతు, శివ ప్రసాద్, రవి కిరణ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 14: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పి.నరేందర్ కథనం ప్రకారం.. లక్ష్మీగూడ నివాసి నరేందర్ మార్కెటింగ్ ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై కాటేదాన్ నుంచి వస్తున్నాడు. మార్గం మధ్యలో స్ప్రింగ్ డలెస్ గ్రామ్ స్కూల్ సమీపంలో వెళ్తుండగా.. మహ్మద్ ఖయాముద్దీన్ హోండా బైక్‌తో నరేందర్ బైక్ హ్యాండిల్‌కు తగిలించాడు. దీంతో నరేందర్ కిందపడిపోవడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మితిమీరిన వేగంతో వాహనాన్ని ఢీకొట్టడంతో నరేందర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు.

గంజాయి మత్తులో.. రోడ్డుపై వెళ్తున్న వ్యక్తిపై దాడి

జవహర్‌నగర్, జూలై 14: గంజాయి మత్తులో ఉన్న యువకుడు రోడ్డుపై వెళ్తున్న మరో వ్యక్తిపై దాడి చేశాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. అంబేద్కర్‌నగర్ రాయన్న కాలనీలో నివాసి రాంబాబుపై గంజాయి మత్తులో ఉన్న శివ(పాతనేరస్తుడు) అకారణంగా దాడి చేశాడు. ఇనుప రాడ్డుతో దాడిచేయడంతో రాంబాబుకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగానే ఉన్నదని బాధితుడి కుటుంబ సభ్యులు చెప్పారు. గంజాయి మత్తుకు బానిసైన శివ, అతడి అనుచరులను వెంటనే శిక్షించాలంటూ స్థానికులు రోడ్డుపై బైఠాయించారు. దీంతో చాలా సేపు రోడ్డుపై వాహనాలు ఆగిపోయాయి. రెండు నెలల కిందటే జైలు నుంచి విడుదలయ్యాడని, శివపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇచ్చారు. జవహర్‌నగర్ పరిధిలో గంజాయి, డ్రగ్స్ క్రయ విక్రయాలు ఎక్కడా జరిగినా.. సేవించినా.. వివరాలను పోలీసులకు ఇవ్వాలని సూచించారు. దీంతో అంబేద్కర్‌నగర్ కాలనీవాసులు శాంతించి, ధర్నాను విరమించారు.

సీఎం రాకతో విద్యార్థుల అక్రమ అరెస్ట్

అల్లాపూర్,జూలై14: సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ పర్యటించిన విద్యార్థులను అక్రమంగా నిర్బంధిస్తున్నారని కూకట్‌పల్లి నియోజవర్గం బీఆర్ఎస్‌వీ నాయకుడు తూము నిఖి ల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జేఎన్‌టీయూకు సీఎం రేవంత్‌రెడ్డి రావడంతో విద్యార్థి విభాగం నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన విషయం విధితమే. ఆదివారం ఇబ్రహీంపట్నం ప్రాంతానికి సీఎం రేవంత్‌రెడ్డి రావడంతో కూకట్‌పల్లి కి చెందిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకుడు తూము నిఖిల్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు. ఇంట్లో శుభకార్యం ఉందని చెప్పిన వినకుండా పోలీసులు తనను బలవంతంగా తీసుకెళ్లారని నిఖిల్ ఆవేదన వ్యక్తం చేశాడు.

భర్త రెండో పెళ్లికి సిద్ధం..

అడ్డుకున్న భార్య

శంషాబాద్ రూరల్, జూలై 14 : భర్త రెండో పెళ్లి చేసుకుంటున్నాడన్న విషయం తెలుసుకున్న భార్య పోలీసుల సహాయంతో పెండ్లిని అడ్డుకుంది. ఈ ఘటన ఆదివారం శంషాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ భాస్కర్ కథనం ప్రకారం.. పాతబస్తీ లాల్‌దర్వాజ ప్రాంతానికి చెందిన కవిత, సిద్ధార్థ దంపతులు. వీరిద్దరి మధ్య గొడవలు రావడంతో వేర్వేరుగా ఉంటున్నారు. అయితే, సిద్ధార్థ ఆదివారం శంషాబాద్ మండలంలోని నర్కూడ గ్రామ శివారులోని ఉన్న ఓ ఫాంహౌజ్‌లో మరో యువతిని పెండ్లి చేసుకుంటున్నట్టు భార్యకు తెలిసింది. దీంతో ఆమె పోలీసులకు సమాచారమిచ్చింది. పోలీసులు, కవిత ఘటనాస్థలానికి వెళ్లగా.. అక్కడ సిద్ధర్థ లేడు. కవిత ఇటీవలమొగలిపుర పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసింది. శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనపై కూడా కవిత ఫిర్యాదు మేరకు పూర్తి వివరాలు సేకరిస్తున్నట్టు ఎస్ఐ భాస్కర్ తెలిపారు.

బైక్ ఢీకొని చిన్నారికి గాయాలు

జూబ్లీహిల్స్, జూలై 14: యూసుఫ్‌గూడ లక్ష్మీనరసింహనగర్‌లో ఆదివారం సాయంత్రం బైక్ ఢీ కొన్న ఘటనలో 5 ఏండ్ల చిన్నారి తీవ్రంగా గాయపడింది. తల్లిదండ్రులతో పాటు బయటకు వెళ్లేందుకు వీధిలోకి వచ్చిన ఐదేండ్ల సమీరాను వేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన చిన్నారిని ఆస్పత్రికి తరలించిన తల్లిదండ్రులు.. జరిగిన ఘటనపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

బోడబండతండాలో ఘనంగా సీత్లా పండుగ

బొంరాస్‌పేట, జూలై 14 : మండలంలోని మేడిచెట్టుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని బోడబండతండాలో గిరిజనులు ఆదివారం సీత్లా పండుగ (మారెమ్మ)ను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మారెమ్మ చిత్ర పటానికి పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, పశు సంపద వృద్ధిచెందాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని తండా ప్రజలు మారెమ్మను ప్రార్థించారు. పూర్వీకుల కాలం నుంచి ఏటా వర్షాకాలంలో సీత్లా పండుగను జరుపుకునే సంప్రదాయం ఉందని, దానిని నేటికీ కొనసాగిస్తున్నామని తండా నాయకులు లక్ష్మణ్ నాయక్ తెలిపారు.

రేపటి నుంచి ఆషాఢమాస చిన్న జాతర

వికారాబాద్, జూలై 14 :వికారాబాద్ అనంతగిరి అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో ఈ నెల 16 వ తేదీ నుంచి 21 వరకు ఆషాఢమాస చిన్న జాతర నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 21న ఆదివారం పౌర్ణమి సందర్భంగా మధ్యాహ్నం 2.30 గంటలకు గరుఢ వాహన సేవ, అనంతరం పెరుగు బసంతం నిర్వహించనున్నట్లు తెలిపారు.

బావమర్ది చేతిలో బావ హత్య

అక్కను కొడుతున్నాడని కర్రతో దాడి

జవహర్‌నగర్, జూలై 14: అక్కను నిత్యం వేధిస్తున్నాడన్న కోపంతో బావమర్ది కర్రతో దాడి చేయడంతో బావ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. శ్రీరామ్‌నగర్‌కాలనీ నివాసి కానుగంటి రాజుగౌడ్(32), భవానీ దంపతులు. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. రాజుగౌడ్ డ్రైవర్. అత్తమామలతో కలిసే రాజుగౌడ్ కుటుంబ సభ్యులు ఉంటున్నారు. శనివారం రాత్రి తాగిన మత్తులో భార్య భవానీని కొడుతుండగా.. అత్త అడ్డురాగా ఇద్దరిని రాజు గౌడ్ కొట్టాడు. ఈ విషయం భవానీ సోదరుడు చందుకు తెలిసింది. మా అక్క, అమ్మను కొడుతావా.. అంటూ కోపంతో కర్రతో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన రాజుగౌడ్‌ను గాంధీ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాజుగౌడ్ కుటుంబసభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్కూటీ ఢీకొని వృద్ధురాలు మృతి

మరొకరికి తీవ్రగాయాలు

శేరిలింగంపల్లి, జూలై 14: ద్విచక్రవాహనం ఢీకొని ఓ వృద్ధురాలు మృతి చెందింది. ఈ ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కొండాపూర్ శ్రీరాంనగర్ కాలనీ నివాసి కుర్మపు కామేశ్వరి (60) ఆదివారం కొండాపూర్ బొటానికల్ గార్డెన్ పాలపిట్ట సైక్లింగ్ పార్క్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్నది. మసీదుబండా వైపు నుంచి బొటానికల్ గార్డెన్ జంక్షన్ వైపు వస్తున్న హోండా యాక్టీవా ద్విచక్రవాహనం అతివేగంగా దూసుకువచ్చి.. రోడ్డు దాటుతున్న కామేశ్వరిని ఢీకొట్టింది. తలకు తీవ్రగాయాలయ్యా యి. ఓ ఆటోడ్రైవర్ చికిత్స నిమిత్తం కామేశ్వరిని సమీపంలోని కొండాపూర్ జిల్లా దవాఖానకు తరలించగా.. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ప్రమాదంతో పాటు స్కూటీపై ఉన్న గీతు బాయికి సైతం తలకు తీవ్ర గాయాలయ్యాయి. అపర్ణ అపార్టుమెంట్‌లో పనిచేస్తున్న గీతుబాయితో పాటు తన యాజమాని పిల్లలు తనీషా, అభియుక్త్‌కు సైతం స్వల్ప గాయాలయ్యాయి. కామేశ్వరి కుమారుడి ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

PUBLIC NOTICE

The General Public is hereby inform that my client **Mr. VUPPALA SESHAIAH, S/o. Venkat Ramulu** has entered into an Agreement of sale to purchase the property forming part of Sy. No.71/2e/2/1, 71/e/4/1, adm. Ac. 1.10 gtssituated at Chennaram Village, Talakondapally Mandal, Chennaram Revenue Division, R.R. District, T.S. from **Mr. Manda Murli Mohan Reddy, S/o. Krishna Reddy** R/o. H.No. 1-1, Chennaram (V), Talakondapally Mandal, R.R. District, T.S. by paying the substantial earnest sale consideration. If anybody he, she or they have got any objection they may see the undersigned with an authenticated documents within (7) days from the date of notice failing which my client shall proceeded to have the register sale deed in hisfavour, thereafter no objection will be entertained.
Sd/- MOHAMMED SHUJAUDDIN, Advocate
16-7-311/2, Opp. Sahifa Masjid,
Azampura, Hyderabad, T.S.- 500024,
Cell: 9000007006.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్స్ 1) శ్రీ మహమ్మద్ గఫ్ఫార్ తండ్రి ఇక్బాల్ నివాసం వివేకానంద కాలని, విలేజ్ & మండలం, శంకర్ పల్లి, జిల్లా రంగారెడ్డి, 2) మహమ్మద్ సాజిద్ తండ్రి మహమ్మద్ అబ్బాస్ మియా నివాసం విలేజ్ & మండలం, బొబ్బిలి గామా, జిల్లా రంగారెడ్డి. 3) కార్దనూరి ఆనంద్ గౌడ్ తండ్రి కార్దనూరి రాములు గౌడ్ నివాసం పర్వేద ఖాలాస, జిల్లా రంగారెడ్డి వారు మిరజాపూర్ గ్రామం, పూడూర్ మండలం, జిల్లా వికారాబాద్‌లో గల పట్టా సర్వే నంబర్ 1/30/1, రక్బా 5-08 గుంటల భూమిని శ్రీ అబ్దుల్ ఖుద్దుస్ తండ్రి గులం రసూల్ నివాసం ఇం.నం. 12-46/2, రోడ్ నం. 3, గోపి నగర్ కాలనీ, శేరిలింగంపల్లి, జిల్లా రంగారెడ్డి గారితో విక్రయ ఒప్పందం చేసుకోవడం జరిగినది. అందువలన నా క్లయింట్స్ యొక్క సమ్మతి మరియు అనుమతి లేకుండా ఏ రకమైన ఒప్పందం/తనఖా/సేల్ డీడ్ కుదుర్చుకొనరాదని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా కోరడమైనది. పై సదరు పట్టా భూమికి సంబంధించి ఒక వేళ కుదుర్చుకుంటే చెల్లనేరవు, నా క్లయింట్స్ వాటికి బాధ్యులుకారు.
సం/- వినోద్ కుమార్ శ్రీవాస్తవ్, అడ్వకేట్, B.A., B.L.
F.No. 303, H.No. 2-3-29, రామ్‌నగర్ కాలనీ, మెదక్, సెల్: 9392012579

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గండిపేట మండలం, వట్టినాగుల పల్లి ప్రాంతానికి చెందిన ఇంగోల్ వృశికేష్ భగవాన్ (29) గచ్చిబౌలి డోమినోజ్ పిజ్జా డెలివరీ బాయ్ పనిచేస్తున్నాడు. శనివారం నానక్‌రాంగూడలో ఓ కస్టమర్‌కు పిజ్జా డెలివరీ చేసేందుకు ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ విప్రో సర్కిల్ సమీపంలోని బీఎస్ఆర్ టెక్‌పార్క్ ఎదురుగా వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన రాయల్ ఇన్‌ఫీల్డ్ ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో తీవ్రగాయాలకు గురైన కృశికేష్ నగరంలోని గాంధీ దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: 6th నవంబర్-కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తెలుగు ఆర్టిస్టులకు అవకాశాలు కల్పించండి

రక్తదానం శిబిరాన్ని ప్రారంభిస్తున్న చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సీఈఓ ఏవీఎస్ శేఖర్

చిక్కడపల్లి,జూలై14 : తెలుగు సీరియల్స్, సినిమాల్లో తెలుగు ఆర్టిస్టులకు అవకాశాలు కల్పించాలని తెలంగాణ మూవీ, టీవీ, డిజిటల్స్ ఆర్టిస్ట్స్ యూనియన్ కోరింది. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సీఈఓ ఏవీఎస్ శేఖర్ హాజరై బ్లడ్ బ్యాంక్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షుడు రాజశేఖర్, ప్రముఖ సినీ యాక్టర్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద కళాకారులను గుర్తించి రేషన్‌కార్డు, డబుల్ బెడ్రూం, ఈఎస్ఐలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సంయుక్త కార్యదర్శి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, నందూరి రామరావు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్ విక్రయం.. ఒకరి అరెస్టు

మల్కాజిగిరి, జూలై 14: జస్సాలకు అలవాటుపడి డబ్బు కోసం మత్తుపదార్థాలను తీసుకువచ్చి అమ్ముతున్న యువకుడి అరెస్టు చేసిన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ కథనం ప్రకారం.. రాజస్థాన్ బర్‌బీర్‌కు చెందిన అశోక్‌కుమార్(25) కొన్ని నెలల కిందట నగరానికి వచ్చి మచ్చ బొల్లారం దర్మరెడ్డికాలనీలో ఉంటు స్టీల్ రేలింగ్ పనిచేస్తుంన్నాడు. గత కొంతకాలంగా రాజస్థాన్ నుంచి మత్తుపదార్థాలు(ఓపీఎం పౌడర్)ను తీసుకువచ్చి అమ్ముతున్నాడు. విశ్వసనీయ సమాచారంతో ఎస్ఓటీ పోలీసులు అశోక్‌కుమార్ ఇంట్లో సోదాలు చేశారు. అశోక్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని తయదైనశైలిలో ప్రశ్నించి ఇంట్లో 2కిలోల ఓపీఎం పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ దాదాపు రూ.2లక్షలు ఉంటుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని అశోక్ కుమార్‌ను రిమాండుకు తరలించారు.

బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు.. ఇద్దరి అరెస్టు

శంషాబాద్ రూరల్, జూలై 14: బెల్ట్ షాపులపై పోలీసులు దాడులు చేసి, అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ ఘటన ఆదివారం శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం.. గగన్‌పహాడ్ పారిశ్రామిక వాడలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారంతో రావడంతో నిఘా పెట్టిన పోలీసులు.. రెండు షాపులపై దాడులు చేశారు. అక్కడ అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరిని పట్టుకున్నారు. వారి వద్దనుంచి మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962